
నవతెలంగాణ 1
రంగారెడ్డి - వికారాబాద్
శనివారం 15 ఏప్రిల్ 2023



సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-తుర్కయాంజల్

సీఐటీయూ ఆధ్వర్యంలో తుర్కయాంజాల్ మున్సిపాలిటీ మన్నే గుడ పరిధిలోని నాగార్జున సాగర్ రహదారి చిరు వ్యాపారస్తులు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారస్తుల యూనియన్ గౌరవాధ్యక్షులు, సీఐటీయూ రం గారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్, కేవీపీఎస్ నాయకులు ఐ.భా స్కర్, మాల్యాద్రి, ఎస్.యాదగిరి, మధు, కుమార్, చిరు వ్యాపారస్తుల యూనియన్ నాయకులు రవికుమార్, కృష్ణ, భాస్కర్, వెంకటేష్, వివిధ రంగాల చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కాంస్య విగ్రహానికి విరాళాలు ప్రకటించిన దాతలు

- కలెక్టర్ విరాళంతో ఉత్సాహంగా ముందుకు వచ్చిన నాయకులు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ పట్టణంలో 132వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రస్తుతం ఉన్న అంబేద్కర్ విగ్రహం చాలా రోజులయినందున కాంస్య విగ్రహం పెట్టాలని ఉత్సాహ కమిటీ విజ్ఞప్తి మేరకు ముందుగా కలెక్టర్ ముందుకు వచ్చి విగ్రహం పెట్టుకోవడం చాలా మంచి పరిణామం. తన వంతు సహకారం సంపూర్ణంగా ఉంటుందని తెలియజేస్తూ ముందుగా తన జీతం నుండి రూ.51వేల చెక్కు డీఎస్డీబ్ల్యూఓ మల్లేశంకు అందజేశారు. కలెక్టర్ ఇచ్చిన స్ఫూర్తితో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రూ.లక్ష వెయ్యి పదహారు, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ రూ.లక్ష, బీసీ కమిషన్ సభ్యులు ఎస్.శుభప్రద్ పటేల్ రూ.50వేలు, దళిత మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాసన్‌పల్లి దేవదాస్ రూ.50వేలు, బంటారం జడ్పీటీసీ సంతోష రాజు రూ.50వేలు అందజేశారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



నవతెలంగాణ-మియాపూర్

మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్పేట్ ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

వెంకటేశ్వర కాలనీలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీపీఐ(ఎం) రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కుర్మయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోహన్, బాలస్వామి, అనసూయ, చరణ్, లక్ష్మి, వెంకట్, రాములు, రవికుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ రుద్రకుమార్ ఆధ్వర్యంలో కాటేదాన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఐటీయూ సీనియర్ నాయకులు జంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్యాం, వెంకటయ్య, రమణ, స్వామి, రాజు, దత్తు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-శంషాబాద్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలం లోని పెద్దతూప్రలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ దిద్యాల వెంకటయ్య, రాజు, వార్డు సభ్యులు బి.సురేష్‌గౌడ్, టి.దాస్, పీఏసీఎస్ డైరెక్టర్లు డి.గౌతమ్ కుమార్, ఎ. రవి బాలయ్య కో-ఆప్షన్ సభ్యులు డి.నరేష్, గ్రామ అధ్యక్షుడు డి.నరసింహ, మాజీ-సర్పంచ్ టి.యాదయ్య, మాజీ ఎంపీటీసీ డి.యాదయ్య, సీనియర్ నాయకులు బి.లక్ష్మయ్యగౌడ్, పి.మల్లారెడ్డి, డి.అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- రాజేంద్రనగర్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు రాజేంద్రనగర్‌లో ఘనంగా నిర్వహించారు. బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కమిటీ చైర్మన్ పలుగు చెరువు మహేష్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ చౌరస్తాలో జరిగిన జయంతి వేడుకల్లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాజేంద్రనగర్ చౌరస్తాలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని తన సొంత డబ్బులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా అంబేద్కర్ భవనం కోసం 2000 గజాల స్థలాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకొని వెళ్లి మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రత్నం, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, టీడీపీ రాష్ట్ర నాయకులు రామేశ్వరరావు, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, సంగీత, అర్చన, నరసింహ, ఎడ్ల కాడి సూర్యం, సామా ఇంద్రపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్‌గౌడ్, డేవిడ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త





నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

బండరాయితో మోది, కత్తితో పొడిచి భార్యను అతికిరాతకంగా భర్త హత్యచేశాడు. ఈ ఘటన చందానగర్ పోలీసుస్టేషన్‌లో పరిధిలో శుక్రవారం జరిగింది. చందానగర్ చందానగర్ సీఐ క్యాస్ట్రో తెలిపిన వివరాల ప్రకారం నరేందర్, అంబికా (27) భార్యభర్తలు. వీరు గతంలో తాండూరులోని ఒకే పాఠశాలలో చదువుకున్నారు. అప్పుడి నుంచి వీరికి పరిచయం ఉంది. ఎనిమిదేండ్ల క్రితం వీరు ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఆరేండ్ల పాప ఉంది. అయితే కొద్దిరోజులుగా అంబికా, నరేందర్‌కు దూరంగా ఉంటోంది. శేరిలింగంపల్లి నల్లగాండ్లలో పాపతో కలిసి ఉంటోంది. బాటా షోరూమ్ భవనంలో శ్యాస బోటిక్ షాపులో పని చేస్తూ జీవనం సాగిస్తోంది. నరేందర్ ఊరులోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో అంబికాపై నరేందర్ కోసం పెంచుకున్నాడు. శుక్రవారం ఉదయం అంబికా పనిచేస్తున్న షాప్ వద్దకు నరేందర్ వచ్చాడు. బండరాయితో అంబికా తలపై బలంగా కొట్టాడు. వెంటనే తెరుకున్న అంబికా తప్పించుకుని పరుగెత్తింది. ఆమె వెంట పడి మరీ ఆమె మేడపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో అంబికా అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

చందానగర్‌లో కల్తీ ఐస్ క్రీంల కలకలం

- కల్తీ పదార్థాలతో ఐస్ క్రీములు తయారు చేస్తున్న కేంద్రంపై ఎస్ఓటీ పోలీసుల దాడి

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

చందానగర్‌లో కల్తీ ఐస్క్రీమ్‌లు కలకలం రేపాయి. చందానగర్ జవహర్ కాలనీలో కల్తీ ఐస్ క్రీమ్ లను తయారుచేస్తున్న కేంద్రంపై మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఐదేళ్లుగా ఎలాంటి అనుమతులు లేకుండా ఐస్ క్రీం తయారీ కేంద్రం నడుపుతున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఐస్‌క్రీం కేంద్రంపై దాడి చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విషయం అందుకు న్న ఫుడ్ సేఫ్టీ అధికారిని హృదయ ఐస్‌క్రీం కేంద్రంకు వెళ్లారు. ఐస్ క్రీమ్ తయారీకి ఉపయోగించే ముడిసరుకు నాణ్యతను పరిశీలించేందుకు ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున తయారీ చేసిన కల్తీ ఐస్ క్రీంలను డంపింగ్ యార్డుకు తరలించారు. రిపోర్ట్‌లో వచ్చే నివేదికను అనుసరించి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ గ్రామానా జయహొ అంబేద్కర్

- పాల్గొన్న మాజీ మంత్రులు చంద్రశేఖర్, ప్రసాద్ కుమార్

నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రామ గ్రామానా జయహొ అంబేద్కర్ నినాదాలతో సభా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో మాజీ మంత్రులు డాక్టర్ ఏ.చంద్రశేఖర్, గడ్డం ప్రసాద్ కుమార్, జడ్పీటీసీ మధుకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సదానందరెడ్డి, టీడీపీ వికారాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు దివాకర్, మర్పల్లి మార్కెట్ ఉపాధ్యక్షుడు రామేశ్వర్, బీజేపీ మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షుడు శేఖర్‌యాదవ్, బట్టు రమేష్, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేశారు. మర్పల్లిలో అంబేద్కర్ యువజన సంఘం, బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం, కోట్ మర్పల్లి, బిల్కల్, పెద్దాపూర్, దామస్తపూర్, సిరిపురం, కోళ్ల పురం,పట్లూర్, పంచలింగాల్, పిల్లిగుండ్ల, భూచనపల్లి, కొంషెడ్పల్లి, తుమ్మలపల్లి, నర్సాపూర్, వీర్లపల్లి, ఘనపూర్, రావులపల్లి, కల్కోడ గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు నాయకులు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నంలోని ఎం.ఎం గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు చేసిన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటాచారి, తహసీల్దార్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పశువుల అక్రమ రవాణా

లారీ పట్టివేత, కేసు నమోదు

నవతెలంగాణ-కొత్తూరు

పశువులను అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం... జహీ రాబాద్ నుంచి షాద్‌నగర్‌కు లారీలో అక్రమంగా మోతాదుకు మించి క్రూరంగా ఎద్దు లను తరలిస్తున్నారు. విషయం తెలుసుకన్న కొత్తూరు పోలీసులు లారీని పట్టుకున్నారు. కేరళ రాష్ట్రానికి చెందిన డ్రైవర్ రన్వీస్‌ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



రాజ్యాంగం అందించిన మహానీయుడు అంబేద్కర్

- వికారాబాద్ జిల్లా నారాయణరెడ్డి
- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

భిన్న సంస్కృతులు, విభిన్న భాషలు ఉన్నప్పటికీ మన దేశ అభివృద్ధికి మంచి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని రైల్వే స్టేషన్ దగ్గర ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాల సందర్భంగా బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగురాలపల్లి మంజుల రమేష్ లతో పాటు జిల్లా కలెక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో సమాన అవకాశాలు, అభివృద్ధికి మన రాజ్యాంగం ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యావంతులు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ సమాజంలో మార్పు కోసం పాటు పడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 10 లక్ష రూపాయల నుండి కోటీ రూపాయల వరకు సబ్సిడీ లేని రుణాలు పొందేందుకు అవకాశం ఇచ్చిందని వీటిని సద్విని చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన ముద్దుబిడ్డ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగాన్ని రాసి దేశానికి అంకితం చేసి ఆయన కొంతమందికి పరిమితం కాకుండా అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలిచారని అన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ బాబా సాహెబ్ సమాజంలో సమానత్వ కోసం కృషి చేసిన మహనీయులని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాలు అయినప్పటికీ దేశం ఒకే తాటిపై ఉండడం రాజ్యాంగ గొప్పతనం అని అన్నారు. అంతకుముందు ఆలంపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చిత్రపటంతో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, జయంతి, మున్సిపల్ కౌన్సిలర్ సురేష్, ఉత్సవాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్, నర్సింలు, దళిత సంఘాల నాయకులు అనంతయ్య, భీమయ్య, దేవదాస్, పెండ్యాల అనంతయ్య, అడ్వకేట్ ఆనంద్, రామచంద్రయ్య, మల్లేష్ లతో పాటు ఉత్సవ కమిటీ కార్యవర్గ సభ్యులు, నాయకులు రత్నారెడ్డి, కిషన్ నాయక్, జిల్లా డిఎస్సిడబ్ల్యూఓ మల్లేష్, డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, అడిషనల్ ఎస్పీ మురళీధర్, వికారాబాద్ ఆర్డిఓ విజయ్ కుమారి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆట, పాటలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



శంషాబాద్‌లో అంబేద్కర్‌కు ఘన నివాళి





నవతెలంగాణ- శంషాబాద్

భారతదేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు నేతలు అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు శంషాబాద్ మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. అన్ని గ్రామాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. శంషాబాద్ జాతీయ రహదారి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ(ఎం), సీపీఐ, ప్రజా సంఘాలు, టీఎస్‌యూటీఎఫ్, బీఆర్ఎస్, కాంగ్రెస్, దళిత సంఘాలు ఎమ్మార్పీఎస్, అభ్యుదయవాదులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కాచారంలో..

మండల పరిధిలోని కాచారం గ్రామంలో మాజీ సర్పంచ్ మైలారం మంజుల భిక్షపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఆచారం మాజీ సర్పంచ్ పొగాకు రాజ్ కుమార్, ఏం.జంగయ్య, చెన్నయ్య యాదయ్య, రాములు, నరసింహ, సుమంత్, విజయకుమార్, బాలయ్య పాల్గొన్నారు.

పెద్ద షాపుర్‌లో..

షాపూర్ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్‌ముదిరాజ్, మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణగౌడ్‌తో పాటు పలువురు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజు, ఉదయ్‌గౌడ్, బి.శ్రీశైలం, జి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శంషాబాద్‌లో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు నీరటి మల్లేష్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు టెలీశ్వరయ్య, ఏపీపీఎస్ జిల్లా నాయకులు ఎర్ర వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జిల్లా ఆనంద్, డీవైఎఫ్ఐ నాయకులు ఏపూరి పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



'ప్రపంచ మేధావి అంబేద్కర్'



నవతెలంగాణ-తుర్కయాంజల్

ప్రపంచ మేధావి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ చౌరస్తాలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలుల్లో భాగంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో వెంకటాచారి, రైతుబంధు జిల్లా చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, ముత్యంరెడ్డి, సామ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ తుర్కయంజాల్ అధ్యక్షుడు, కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు కల్యాణ్‌నాయక్, భాగ్యమ్మధన్‌రాజ్, పుల్లగుర్రం కీర్తనావిజయా నంద్‌రెడ్డి, సంగీత మోహన్‌గుప్తా, అంబేద్కర్ సంఘం నాయకులు చెక్క బాలనర్సింహ, నాయకులు కొంతం యాదిరెడ్డి, సంపతీశ్వర్‌రెడ్డి, ఆర్ల కృష్ణ, కొండూరు వెంకటేశ్, మేతరి శంకర్, కందాడ సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంటి శుక్ల శస్త్ర చికిత్సకు అత్యాధునిక వైద్యం



- మియాపూర్ శంకర నేత్రాలయలో పరికరాన్ని ఆవిష్కరించిన వైద్యులు

నవతెలంగాణ-మియాపూర్

కంటి శుక్ల శస్త్ర చికిత్సకు ఉపయోగపడే అత్యాధునిక వైద్య పరికరాన్ని మియాపూర్ శంకర నేత్రాలయలో శుక్రవారం ప్రారంభించారు. ఈ పరికరం పేరు అల్కాన్ ఆర్గోస్ ఇది సౌత్ ఇండియా, సెంట్రల్ ఇండియాలోనే మొట్టమొదటి సారిగా అందుబాటులోకి వచ్చిన పరికరం. ప్రధానంగా ఆల్గోస్ టెక్నాలజి కాటరాక్ట్ (శుక్లము) శస్త్ర చికిత్సలో ఉపయోగపడుతుంది. ఈ కొత్త టెక్నాలజీతో స్కానింగ్ చాలా సమర్ధవంతంగా అత్యధిక ఖచ్చితత్వంతో పనిచేస్తుందని అల్గోస్ ప్రతినిధులు వివరించారు. మొత్తం ముదిరి పోయి దృఢమైన, దట్టమైన శుక్లం ఉన్న రోగులకు కన్నుని టచ్ చేయకుండానే స్కాన్ చేయగలదనీ తెలిపారు. చిన్న పిల్లల కంటి శుక్లంలలో కూడా ఖచ్చితత్వంతో సమర్ధవంతంగా స్కాన్ చేసే సౌలభ్యం ఉన్నట్లు వివరించారు. ఇటీవల కాలంలో ఇలాంటి శుక్లాల సమస్యలు పెరిగాయని అత్యాధునిక వైద్యాన్ని సరసమైన ధరలకే అందిస్తామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ తాటిపల్లి, సుష్మా రాజ, నవీన్ నూకల, రమ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
వికారాబాద్
శనివారం 15 ఏప్రిల్ 2023



సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, రవి, యాదవచారి, రసూల్, కృష్ణయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'అంబేద్కర్ బాటలో అందరూ నడవాలి'



నవతెలంగాణ-కొడంగల్

అంబేద్కర్ సూచించిన బాటలో అందరూ నడవాలని, ఆయన ఆశయాలు కొనసాగించడమే ద్వారానే సమాజ మార్పు జరుగుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుసచంద్రయ్య సర్పంచ్ ఖాజాలు అన్నారు. దుద్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ దేశ రాజ్యాంగ నిర్మాణం కోసం అవిరళ కృషి చేసిన అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చే దిశలో పయనించాలన్నారు. కార్యక్రమంలో దుద్యాల పంచాయతీ కార్యదర్శి జైపాల్, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం. వెంకటయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు, సామాజిక న్యాయం సాధనకు, ఆర్థిక అసమానతలు రూపుమాపడానికి, సమ సమాజం స్థాపనకు సీపీఐ(ఎం) నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు రామకృష్ణ, ఎండీ హబీబ్, సత్యయ్య, యాదయ్య, రఘురామ్, శేఖర్, శ్రీను, రమేష్, రవి, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దారుర్ మండల పరిధిలోని నాగారంలో అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల్లో భాగంగా యువజన సంఘం నాయకులు ఏ.శ్రీనివాస్, ఎం. నవీన్‌కుమార్, తలారి వెంకట్, గ్రామపంచాయతీ కారుబార్ నందు, దారుర్ ఎంపీపీ విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి, శ్వేతా నరోత్తం రెడ్డి, ఎంపీటీసీ ఉప సర్పంచ్ వెంకటయ్య అంగన్‌వాడీ టీచర్ అరుణ, మైనార్టీ మిత్రులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, మండల డీఎస్పీ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్ మహారాజ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. కార్యక్రమంలో భాగంగా వార్డ్ మెంబర్ మదనపల్లి శ్రీనివాస్ తలారి వెంకట్ బాలరాజ్ నవీన్ గణేష్ మైనార్టీ మిత్రులు కరీం గుజరాత్ షరీఫ్ నవీన్ కుమార్ ప్రసాద్ కుమార్ అబ్బాస్ రవికుమార్ పాల్గొన్నారు.

బావిలో పడి ఓ వ్యక్తి మృతి



నవతెలంగాణ-వికారబాద్ డెస్క్

బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. పెద్దేముల్ గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ పొలం వద్ద నూతనంగా పీర్లను ఏర్పాటు చేశారు. బంధువైన ధారుర్ చెందిన తిరుపతి శ్రీనివాస్(36) పొలం వద్ద ఉన్న బావిలో స్థానానికి వెళ్లి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పెద్దేముల్ ఎస్సై అన్వేష్ రెడ్డి పోలీస్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు.

డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని జామియా మస్జిద్‌లో డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందన్నారు. నెలరోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తారన్నారు. ఇఫ్తార్ విందులతో మత సామరస్యం పెంపొందుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. పండగలకు తోఫాలు ఇస్తూ వారికి అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోహెబ్, పరిగి సదర్ మోయిస్,ఎస్సీ బాబయ్య పూడూరు మాజీ జడ్పీటీసీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు అశోక్ వర్ధన్‌రెడ్డి,మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు మీర్ మహమూద్ అలీ, నార్మల్ డైరెక్టర్ వెంకట్రాంరెడ్డి, పాలది శ్రీనివాస్, వమాదారం మాజీ సర్పంచ్ చిలకమర్రి వెంకటయ్య, కర్రోళ్ల మాణిక్యం, నరసింహారెడ్డి, దస్తగిరి పటేల్, మల్లెమాలగూడ సుల్తాన్, రహీం పటేల్,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

బషీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట

- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



నవతెలంగాణ-పరిగి

సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశాడని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఎగరవేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. సర్పంచ్ రేణుక వెంకటేష్ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేయాలని లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. రైతు బీమా, రైతుబంధు, వ్యవసాయరంగానికి 24 గంటల కరెంటు వంటి పథకాలు తీసుకువచ్చి రైతులకు అండగా నిలిచారన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తున్నామన్నారు. పాలమూరు ఎత్తిపోతల ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం చేస్తామన్నారు. త్వరలోనే రుణమాఫీ చేపడతామన్నారు. లక్ష్మీదేవిపల్లిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమని మరిన్నీ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇస్తామని లక్ష్మీదేవిపలికి వచ్చే రోడ్డును వేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, ఎంపీపీ అరవింద్‌రావు, వైస్‌ఎంపీపీ కావలి సత్యనారాయణ, రైతుబంధు అధ్యక్షుడు రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, సయ్యద్‌పల్లి వెంకటయ్య, సయ్యద్ పల్లి రాములు, యాదయ్య, రామచందర్, రమేష్ నాయక్, మాణిక్యం, జాక్ రవి, కిరణ్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి



- అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

నవతెలంగాణ-కొడంగల్

అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహనుండాలని స్టేషన్ ఫైర్ అధికారి పవన్ కుమార్ అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక శాఖ కార్యాలయంలో పరికరాల స్టాల్ ఏర్పాటు చేశారు. అగ్నిమాపకు శాఖలో పని చేస్తూ చనిపోయిన అగ్నిమాపక సిబ్బంది ఆత్మ శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించారు, అనంతరం యువకులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ అ ప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిలిండర్ ప్రమాదవశాత్తు పేలినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఏ విధంగా తప్పించుకోవాలి అనేది తెలిపారు. కార్యక్రమంలో ఫైర్ మాన్ శామప్ప, ఆనందం, శ్రీనివాస్, సయ్యద్ మతిన్, భీమ్ రెడ్డి, గోవింద్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్లలో చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-కుల్కచర్ల

మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాదరావు మాట్లాడుతూ..వేసవికాలంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మిట్టా పరమేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ బీజేపీ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకటరామిరెడ్డి, బీజేపీ మండలాధ్యక్షులు గాదె మహిపాల్ ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు అంజిలయ్య మోత్కూరు సర్పంచ్ కేశవులు, అఖిల భారత గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్కచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రామ్, రాము యాదవ్, చంద్ర లింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు





- తాండూరులో భారీ ర్యాలీ, పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు
- అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి
- ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి అడుగుజాడల్లో నడుస్తూ తాండూరు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలను ప్రతిష్టించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రపంచమే చూసేవిధంగా హైదరాబాద్ నడిబొడ్డున మనం జరుపుకుంటున్నామన్నారు. 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించి, అన్ని మతాలు, కులాలు సమానమంటూ, దళితులను గుర్తించాడడానికి అంబేద్కర్ ఉత్సవాలే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు, మున్సిపల్ కౌన్సిలర్లు విజయదేవి రంగారావు, సంగీత ఠాగూర్, మంకాల రాఘవేందర్, ప్రజా సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కుల్కచర్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







నవతెలంగాణ-కుల్కచర్ల

దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు, డీసీసీబీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి, కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్‌శరత్ కుమార్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ.. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన ఎన్నో పోరాటాలు సాగించారని భారత రాజ్యాంగం రచించి దేశ ప్రజలకు అందించారన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు యువజన సంఘలా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





వీఓఏలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు చేయాలి

- ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి వీఓఏల వినతి



నవతెలంగాణ-కొడంగల్

వీఓఏలకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం అమలు చేయాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి దౌల్తాబాద్, కొడంగల్, బొంరాస్‌పేట్ మండలాలకు చెందిన వీఓఏలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోపాల్, జిల్లా అధ్యక్షురాలు సుజాత, దౌల్తాబాద్ మండలాధ్యక్షులు గోపాల్ గౌడ్, కొడంగల్ మండలాధ్యక్షులు అంజిలప్ప, బొంరాస్‌పేట్ మండలాధ్యక్షులు రూపులనాయక్‌లు మాట్లాడుతూ వీవోఏలను సెర్ప్ ఉద్యోగుల గుర్తించి ఉద్యోగ భద్రత, కనీస వేతనం రూ.26 వేలతో పాటు అర్హులైన వీఓఏలకు సీసీలుగా ప్రమోషన్ కల్పించాలన్నారు. రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామాల్లో సంఘాలను ప్రతిష్టవంతంగా తయారు చేయటానికి వీవోఏలు ఎంతగానో కృషి చేస్తున్నారని, అయినప్పటికీ ఎటువంటి ఉద్యోగ భద్రతగానీ, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించడంలేదన్నారు. వీఓఏ సెర్ప్ సంస్థలు ఉద్యోగులుగా గుర్తిస్తూ గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతీ వీఓఏకు నెల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న రూ.3900 వేలతో ఎలా బతకాలో ఆలోచించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె విరమించేది లేదన్నారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వీఓఎల డిమాండ్లను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వీఓఏలు నవజ్యోతి, చరిత, గుర్నాథ్, అమృతమ్మ,ఆంజనేయులు తదితరులున్నారు.

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్





- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దోమ మండల పరిధిలోని బడెంపల్లీ, దిర్సంపల్లి, దోమ ఆయా గ్రామాల్లో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క యువతా అంబేద్కర్ లాగ ఎదగాలన్నారు. అనంతరం మండల కేంద్రం నుండి నగరంలోని అంబేద్కర్ 125 విగ్రహావిష్కరణకు బయలుదేరుతున్న బస్సును జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేశం, పీఏసీ ఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, మండలాధ్యక్షులు గోపాల్ గౌడ్, యూత్ అధ్యక్షులు మచ్చేందర్ రెడ్డి, ప్రచార, ప్రధాన కార్యదర్శులు కృష్ణ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సర్పంచులు రాజిరెడ్డి, కవితశ్రీనివాస్ రెడ్డి, శాంతకొండా రెడ్డి, అంబేద్కర్ సంఘల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి , అంబేద్కర్





- ఎంపీపీ టీ. బాలేశ్వర్ గుప్తా
- నూతనంగా అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

భారతదేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి, అని ఎంపీపీ టీ బాలేశ్వర్ గుప్తా అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం యాలాల మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యువత, ప్రజా సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి, ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని గోరేపల్లిలో ఎంపీపీ బాళేశ్వర్ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేశారు. మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ జడ్పీటీసీ సభ్యులు సిద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూల దండ వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు అయ్యగాల్లా భీమయ్య తాండూర్ కాంగ్రెస్ బి.బ్లాకు అధ్యక్షులు అనిల్‌శెట్టి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. తపస్ సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నుంచి హైదరాబాద్ అంబేద్కర్ స్మృతి వనం, 125 అడుగుల కాంస్య అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు, ప్రారంభోత్సవానికి టీఎస్ఆర్‌టీ బస్సులో నాయకులు, ప్రజలు తరలి వెళ్లారు. బస్సును ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమాలలో అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు, ప్రజా సంఘాలు, యువజన సంఘాలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.



నవాబుపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు





- పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

నవతెలంగాణ-నవాబుపేట్

గ్రామ గ్రామానా ఘనంగా ప్రపంచ మేధావి అంబేద్కర్ 132వ జన్మదిన ఉత్సవాలను ఆయా గ్రామాల సర్పంచులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీజేపీ నాయకులు, అంబేద్కర్ అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు, భారీ సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు మాలాలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల్లో సర్పంచులు బహుజనులు ఎంపీపీ కాలభవాని జడ్పీటీసీ కాలే జయమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కందాడ నాగిరెడ్డి, ఎంపీటీసీ పద్మనాగిరెడ్డి పంచ్ విజయలక్ష్మి ప్రకాశం, అనితా రంగారెడ్డి, నాయకులు రంగారెడ్డి, ఆనందం, చంద్రశేఖర్, ఏసుదాస్, రత్నం, ప్రభాకర్, బుచ్చయ్య, ఎమ్మార్పీఎస్ రవికుమార్ కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి వెంకటయ్య సంగారెడ్డి, వడ్డే రాములు, ఎంపీటీసీ యాదయ్య, సామ వెంకట్ రెడ్డి, కొండల్ యాదవ్, రామకృష్ణ, గాలయ్య, బీజేపీ నాయకులు వర్రీ తులసిరామ్, సారాజగన్, చంద్రకాంత్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.





అందరివాడు అంబేద్కర్

- మైనార్టీ, బీఎస్పీ నాయకులు





నవతెలంగాణ-మర్పల్లి

అంబేద్కర్ ఓ మతానికి కులానికి చెందిన వాడు కాదు అందరివాడు అంబేద్కర్ అని మైనార్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ ఖలిమోద్దీన్, బీఆర్ఎస్ మర్పల్లి పట్టణ అధ్యక్షుడు మహమ్మద్‌గఫార్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మొహమ్మద్ సలీమోదీన్, బీఎస్పీ మండలాధ్యక్షుడు పి.శ్రీనివాస్, వికారాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు టి. రాజు, జిల్లా మైనార్టీ కన్వీనర్ సయ్యద్ అన్వర్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి బాణాసంచ పేల్చి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు సోహెల్ షరీఫ్, గౌస్, మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ జాఫర్, ఖజషరీఫ్, జావేద్, ఖాసిం, ఉస్మాన్, యూసుఫ్, అప్రోచ్ షరీఫ్, ఖయ్యూం, నలీం,మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు పాడిఆవు మృత్యువాత



నవతెలంగాణ-కేశంపేట

పిడుగుపాటుకు పాడిఆవు మృత్యువాత పడింది. ఈ ఘటన కేశంపేట మండలం సుందరాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పూన్యాతండాలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో భారీ పడింది. ఈ నేపథ్యంలోనే పూన్యాతండాకు చెందిన నేనావత్ అమృత పాడి ఆవుపై పిడుగు పడడంతో మత్యువాత పడింది. తమ జీవనోపాధి అయిన పాడి ఆవు ఆకస్మిక మతి పట్ల గిరిజన మహిళా రైతు అమృత కన్నీరు మున్నీరయింది.ఆవు మతి చెందడంతో 70 వేల రూపాయల వరకూ నష్టం వాటిల్లింది. ఆ ఆవు మృత్యువాత పడటంతో జీవనోపాధి కోల్పోయామని గిరిజన మహిళా రైతు బోరున విలపిస్తుంది. బాధిత మహిళా రైతుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని తండావాసులు విజ్ఞప్తి చేశారు.

నేడు కేశంపేట మండలంలో ఎమ్మెల్యే పర్యటన

బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మురళీధర్ రెడ్డి



నవతెలంగాణ-కేశంపేట

షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ నేడు కేశంపేట మండలంలో పర్యటించనున్నట్టు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మురళీధర్ రెడ్డి తెలిపారు. మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మంగలిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని వివరించారు. ఈకార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

శంకర్‌పల్లిలో ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్పల్లి మున్సిపల్‌లో అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్, కౌన్సిలర్లు శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి సిహెచ్ అశోక్, నాయకులు అశోక్ కుమార్, బాలకృష్ణ మున్సిపల్ సిబ్బంది తదితరులు కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.



అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం

శంకర్‌పల్లి : మండలంలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని గ్రామ ఉపసర్పంచ్ శాంతి కిషన్ సింగ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, వారితోపాటు వార్డు సభ్యులు వై. ప్రవీణ్ కుమార్, నరేష్ సింగ్, కోపాల్ నాయక్, డప్పు శీను తదితరులు ఉన్నారు

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ : సర్పంచ్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని సర్పంచుల సంఘం పోరం జిల్లా అధ్యక్షులు, మిర్జాగూడ గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని ఇంద్రారెడ్డి నగర్ శుక్రవారం గ్రామ ఉపసర్పంచ్ శాంతి కిషన్ సింగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, వార్డ్ సభ్యులు ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వై. చిట్టెమ్మ వి. శారదభాయ్, నరేష్ సింగ్, సీనియర్ నాయకులు నరసింహ గౌడ్, డైరెక్టర్ ఒగ్గు అంజయ్య ,గోపాల్ నాయక్, అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాలు గీతాంజలి, డప్పు శీను, చెన్నయ్య, కృష్ణ, కళాబృందం, అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





శంకర్‌పల్లి : మండలంలోని మోకిలా గ్రామంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ సువిత్రామ్మోహన్ రెడ్డి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు ఎల్లయ్య ,ఆశీర్వాదం తదితరులు ఉన్నారు



శంకర్‌పల్లి : శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ ఆర్ఐలు విక్రమ్‌రెడ్డి, తేజ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

శంకర్‌పల్లి : అంబేద్కర్ జయం సందర్భంగా గోపులారం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించిన గ్రామ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



కల్వకోల్‌లో ఘనంగా బీ.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు





నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

మహేశ్వర మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో డాక్టర్ బీ.ఆర్ అంబే ద్కర్ 132వ జయంతి వేడుకలను మహే శ్వరం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు థామస్ రెడ్డి ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చంద్రయా యాదవ్, ఆరడి వెంకటేష్ యాదవ్, కొండని లక్ష్మణ్, మైపాల్, రమేష్, సుధాకర్, రవిగౌడ్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

మహేశ్వరం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను ఎంపీపీ రఘుమారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సునీత అంద్యనాయక్, మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షులు హనుమగల చంద్రయ్య, ఎంపీడీవో నరసింహులు, పంచాయతీ సెక్రటరీ వజ్ర లింగం, డాక్టర్ రాజ గోపాల్, చందు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కషి చేయాలి : సర్పంచ్



నవతెలంగాణ-ఆమనగల్

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ కొప్పు మంజులాయాదయ్య పిలుపు నిచ్చారు. మండలంలోని చింతలపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం సర్పంచ్ మంజుల యాదయ్య ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



యాచారం : వాడవాడలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో నూతనంగా అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు.



అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలోని ఇంద్రారెడ్డినగర్ కాలనీలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గోర్ సేనా ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోర్‌సేన నాయకులు జె.గోపాల్ నాయక్, ఎన్.గణేష్ నాయక్, ఎస్.రాజు నాయక్, ఎన్. రామునాయక్, రాజునాయక్, శారద భాయ్ ఉన్నారు.



అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు గోనె ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముడిమ్యాల్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు గోనె ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల్ గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో యువత నడవాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సూర్యాపేట స్వరూపలక్ష్మయ్యగౌడ్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాసగౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి వాజిద్, గ్రామ పెద్దలు, యువకులు, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



శంకర్పల్లి మండల కేంద్రంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి పురస్కరించుకుని అంబేద్కర్ సంఘం సభ్యులు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ సర్పంచ్ శ్రీధర్, సింగపురం రామచందర్, మున్సిపల్ కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్, సంఘం సభ్యులు ఉన్నారు.

నవతెలంగాణ-శంకర్‌పల్లి

విప్లవ ఉద్యమ వీరుడు కామ్రేడ్ జార్జిరెడ్డి

ప్రగతి శిల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్



నవతెలంగాణ-చేవెళ్ల

విప్లవ ఉద్యమ వీరుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని ప్రగతి శిల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ అన్నారు. శుక్రవారం కామ్రేడ్ జార్జ్ రెడ్డి 51 వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ...నూతన శాస్త్రీయ విద్యా- నవ సమాజం నిర్మాణానికి విద్యార్థి, యువతరాన్ని విప్లవ ఉద్యమాలకు పురుడు పోసిన వ్యక్తి కామ్రేడ్ జార్జిరెడ్డి అని కొనియాడారు. కుల మతోన్మాదులను తరిమికొట్టి, పిడి ఎస్‌యూ విద్యార్థి నేత, యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్, హైదరాబాద్ చేగువేరా, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరూ పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు కోజ్జంకి జైపాల్, కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, మల్లేపల్లి సురేష్, న్యాలట అశోక్, అనిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-కొత్తూరు

మండలంలోని ఎస్విపల్లి గ్రామంలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హరినాద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మె సత్తయ్య, ఉపసర్పంచ్ ఎమ్మె బాలరాజు, రాందాస్ నాయక్, మల్లారెడ్డి, కుమ్మరిగూడెం శ్రీశైలం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ కోర్టు ఆవరణలో శుక్రవారం ఆమనగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మల్లేపల్లి జగన్, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, కోశాధికారి ఎర్రవోలు శేఖర్ తదితరుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు వస్పుల మల్లేష్, కొప్పు కృష్ణ, బిక్య నాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు తరలిన శంకర్‌పల్లి అధికారులు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

హైదరాబాదులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్న సభకు శంకరపల్లి డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక ఆధ్వర్యంలో అధికారులు నాయకులు శుక్రవారం తరలివెళ్లారు. వెళ్లిన వారిలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, ఎంపీడీవో వెంకయ్య, ఆర్ఐలు విక్రమ్‌రెడ్డి, తేజ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కావలి గోపాల్, మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్, కౌన్సిలర్ శ్రీనాథ్‌గౌడ్, పొద్దుటూరు గోవర్ధన్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, మాణిక్యం, ఆర్.అనుష,ఆర్పీలు, పొదుపు సంఘాల మహిళలు తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ కల్పించిన హక్కులతోనే బహుజనులకు గౌరవం

- మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అనంతయ్య మాదిగ

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్



అంబేద్కర్ కల్పించిన హక్కులతోనే బహుజనులకు గౌరవం దక్కుతోందని మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిన్నోళ్ల అనంతయ్య మాదిగ అన్నారు. అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా పట్టణంలోని ముఖ్య కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో చెన్నగళ్ళ శ్రావణ్ కుమార్ మాదిగ, కల్లేపల్లి బాలరాజు, కొంగర లక్ష్మన్న, ఆనగళ్ళ ఆనంద్, బొబ్బిలిగమ పాండు, శ్రీకాంత్, శ్రీకాంత్,ఆవుల పెంటయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడు





- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ
- పార్టీలకు అతీతంగా హాజరైన దళిత సంఘాల నేతలు ప్రముఖులు

నవతెలంగాణ-కొత్తూరు

డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అందరివాడని ఆయన ఆశయాల్లో పది శాతం ఆచరించినా అదే ఆయనకు మనమిచ్చే అసలైన ఘన నివాళి అని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. కొత్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అణగారిన కులంలో పుట్టిన అంబేద్కర్ నవ సమాజ స్థాపన కోసం అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావితరాలకు ఆదర్శమనీయడని అన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడిచి నవ సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కుల మతాలకతీతంగా సమాజాన్ని రూపు దిద్దే విధంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు గొప్పవన్నారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విగ్రహ ఏర్పాటుకు కషి చేసిన ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డిని ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. బీఆర్ అంబేద్కర్ ఓటు అనే ఆయుధాన్ని హక్కుగా కల్పించారనీ, ఆ హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, నందిగామ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ఎంపీడీఓ శరత్ చంద్రబాబు, కొత్తూరు మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శోభ లింగం నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కృష్ణయాదవ్, పెంటనోళ్ల యాదగిరి, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, సర్పంచులు కాట్న రాజు, బి సత్తయ్య, సంతోష్ నాయక్, అంబటి ప్రభాకర్, అజయ్ నాయక్, రవి నాయక్, ఎంపీటీసీలు ఎర్రవల్లి ప్రసన్న, ఇందూరి సత్యమ్మ, నాయకులు మైసగళ్ళ రమేష్, దయానంద్ గుప్తా, లింగం నాయక్, గోపాల్ నాయక్, శ్రీరాముల యాదవ్, మల్లాపూర్ ఉప సర్పంచ్ పిన్నింటి హరిత, నేనావత్ గోపాల్ నాయక్, నల్లవోలు నరేందర్ రెడ్డి, దయ్యాల పాండు, దయ్యాల మల్లేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పెంట నోళ్ల రవికుమార్, బీఎస్పీ నేతలు జగన్, కొత్తూరు అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానానికి నిలువుటద్దం బీఆర్ అంబేద్కర్





- కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్
- అంబేద్కర్ యూత్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-కొత్తూరు

ప్రపంచం గుర్తించిన మేధావి, అంటరానితనం నుంచి గర్జించిన విస్ఫోటనం. మనువాదంపై ఎక్కుపెట్టిన ఆయుధం, దేశం కోసం జీవితాన్ని అర్పించిన త్యాగం, ప్రపంచం గుర్తించిన జ్ఞానం, బడుగు, బలహీన వర్గాల వెలుగు రేఖ. దేశ భవిష్యత్తుకు దిక్సూచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం కొత్తూరు మండలంలోని వివిధ గ్రామాల్లో మున్సిపాలిటీ కేంద్రాల్లో పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో అంబేద్కర్ యూత్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ హాజరై ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డాక్టర్ బీ.ఆర్ ప్రతి ఒక్కరి మన్ననలు పొందారని అన్నారు.


మండలంలోని గూడూరులోని పంచాయతీ ఆవరణలో సర్పంచ్ బి. సత్తయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయానంద గుప్తా, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మున్నూరు పద్మారావు, మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీ టీసీలు కృష్ణయ్య, నరసింహగౌడ్, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజు చారి, అంబేద్కర్ యూత్ సభ్యులు నరసింహగౌడ్, భాస్కర్, రాజేందర్, కొత్తూరు మున్సిపాలిటీ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కోస్గి యాదయ్య, గూడూరు గ్రామ కమిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు గుండు సురేష్, దశరథ, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడంలో సంతృప్తి : సర్పంచ్



నవతెలంగాణ-కేశంపేట

వేసవి తాపంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులకు, ప్రజల దాహార్తిని తీర్చడంలోనే సంతృప్తి ఉందని కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి సొంత ఖర్చులతో గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రయా ణికుల, గ్రామస్తుల దాహార్తి తీర్చటం కోసం చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ చలి వేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుందరయ్య, ఎంపీటీసీ బుజ్జి రాంచందర్ నాయక్, వార్డు సభ్యులు నరేందర్, నారాయణ నాయక్, బిక్షపతి, నాయకులు లక్ష్మినారాయణ, కుర్వగూడెం గూడెం నర్సింలు, బాలయ్య, పకీరగౌడ్, చిన్న జనార్ధన్, శ్రీను, రామకృష్ణ, రుక్మారెడ్డి, యాదయ్య, బాలయ్య గౌడ్, బిక్షపతి, యువజన సంఘాల నాయకులతోపాటు తదితరులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

- ముద్దంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య

నవతెలంగాణ-షాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక సమన్వయ సమానత్వ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని ముద్దంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య అన్నారు. శుక్రవారం అంబేద్కర్ పుట్టినరోజులు పురస్కరించుకుని సంకేపల్లిగుడా గ్రామంలో గ్రామ సర్పంచ్ దర్శనంతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి, వారు మాట్లాడుతూ బాబాసాహెబ్‌ను ఆదర్శంగా తీసుకుని గ్రామాన్ని అన్ని వర్గాలకు అనుకూలంగా అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీటీసీ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, నాయకులు, పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవితం దేశానికి ఆదర్శం

- అంబేద్కర్ ప్రజా సంఘ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం

నవతెలంగాణ-కొత్తూరు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం దేశానికి ఆదర్శమని యువత ఆయన అడుగుజాడల్లో నడిచి ఆశయ సాధనకు కృషి చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని గూడూరు గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో మైలారం ప్రవీణ్, విశాల్, అశోక్, బన్నీ కర్ణకర్, బీజేపీ సీనియర్ నాయకులు శివలింగం, బి.పోచయ్య, కుమార్‌గౌడ్, శేఖర్, రఘు గుప్త పాల్గొన్నారు.



బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం



- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవతెలంగాణ-చేవెళ్ల

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 132 జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని అన్నారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యులు గుండాల రాములు, సున్నపు వసంతం, చేవెళ్ల గ్రామ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, సీపీఐ సీనియర్ నాయకులు రామస్వామి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో జై భీమ్ నినాదాలతో హోరెత్తిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్, ఎంపీపీ నేనావత్ అనిత విజయ్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ జక్కు అనంత్‌రెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్లు, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు దేవేందర్, ప్రధాన కార్యదర్శి ఎనుముల రమేష్, ప్రచార కార్యదర్శి అబ్దుల్ హఫీజ్, కార్యవర్గ సభ్యులు నరేందర్, పవన్, నీరటి రాజు, రంజిత్, పలు పార్టీల, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



షాబాద్‌లో ఘనంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ఆయా పార్టీల నాయకులు, సంఘాలు, యువకులు బాబాసాహెబ్‌కు ఘన నివాళి



నవతెలంగాణ-షాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం షాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, యువజన సంఘాలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల్లో, మండల కేంద్రంలో వేర్వేరుగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపించిన మార్గంలో నడుస్తూ దేశాన్ని అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ ప్రశాంతి, మహేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ జడల లక్ష్మిరాజేందర్‌గౌడ్, పార్టీ నాయకులు తొంట వెంకటయ్య, వెంకట్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, చేవెళ్ల నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తమ్మలి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశమల్ల అంజనేయులు, కుద్దూస్, హైతాబాద్ మాజీ సర్పంచ్ రాకల శేఖర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లేష్, చంద్రారెడ్డి, అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, నరెడ్లగూడెం జంగయ్య, గౌరీశ్వర్ ,బేగరి శేఖర్, చాగంటి శ్రీనివాస్,చర్ల కుమార్, చర్ల సత్తయ్య, మహమ్మద్ గౌస్ పాషా, తదితరులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో...

షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఏబీవీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు కిరణ్, ఏబీవీపీ షాబాద్ నగర కార్యదర్శి ప్రవీణ్, శ్రీకాంత్ పాల్గొని నివాళులర్పించారు.

బీసీ సేన ఆధ్వర్యంలో...

బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని షాబాద్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాపోలు నర్సింలు, శ్రీశైలం, కృష్ణ, తదితరులున్నారు.

భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



నవతెలంగాణ-షాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక సమన్వయ సమానత్వ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాదిద్దామని ముద్దం గూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య అన్నారు. శుక్రవారం అంబేద్కర్ పుట్టినరోజులు పురస్కరించుకుని సంకేపల్లిగుడా గ్రామంలో గ్రామ సర్పంచ్ దర్శనంతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి, బాబాసాహెబ్‌ను ఆదర్శంగా తీసుకుని గ్రామాన్ని అన్ని వర్గాలకు అనుకూలంగా అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహాయ సహకారాలు ఎప్పటికీ అందిస్తామని ఎంపీటీసీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





నవతెలంగాణ-మొయినాబాద్

మొయినాబాద్ మండల కేంద్రంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కె. శ్రీనివాస అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగా రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎం. ప్రభులింగం, సీపీఐ చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ కె. రామస్వామి, ఏఐటీసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కౌన్సిల్ సభ్యులు మల్కాన్ సుధాకర్‌గౌడ్, సీపీఐ నాయకులు బి.సుభాన్‌రెడ్డి, శంకర్‌పల్లి మండల కార్యదర్శి పి.సుధీర్, నాయకులు జలీల్, శ్రీ శ్యాంసుందర్, నరేందర్, శేఖర్, శివయ్య, సీపీఐ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు గూడెం సుభాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కొమ్మిడి వెంకట్ రెడ్డి, తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్ కలిసి, మొయినాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వాస్పత్రి సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్గని యాదయ్య గౌడ్, భిక్షపతి యాదవ్, షాబాద్ ప్రవీణ్, బుర్రకాయల వెంకటేష్ ముదిరాజ్, పంచలింగాల రాఘవరెడ్డి, బంది నరహరి, కొమ్మిడి ఇంద్రారెడ్డి, వడ్ల శ్రీనివాస్ చారి, బేగరి శ్రీనివాస్, షరీఫ్, మూర్తి, రాజు గౌడ్, ప్రవీణ్, కనగళ్ల రాజు, తొలకట్ట సత్యనారాయణ, నరేష్ పాల్గొన్నారు

బడుగు, బలహీన వర్గాల మహనీయుడు అంబేద్కర్

- జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్ కందుకూరి



నవతెలంగాణ-తాండూరు

బడుగు, బలహీన వర్గాల తలరాతను మార్చిన మహనీయుడు బాబాసాహెబ్ అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్ కందుకూరి అన్నారు. అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌక్ వద్ద జై భీమ్ ఉత్సవ కమిటీ బీసీసంఘం, ప్రజాసంఘాలు నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంస్కరణలు తేవడమే కాకుండా రాజ్యాంగంలో వారి హక్కులను పొందపరచి బడుగు, బలైన వర్గాల తలరాతను మార్చిన మహనీయుడని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ సంపత్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ సోమశంకర్, సీపీఐ(ఎం)కార్యదర్శి శ్రీనివాస్, జై భీమ్ సభ్యులు జూటుపల్లి వెంకట్, శివస్వేరో సాయి నవీన్, ఎల్లప్ప, సురేందర్, బీసీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్‌సుకూర్, ప్రజాసంఘాల నాయకులు చెంగోల్ వెంకట్, చంద్రయ్య, బసయ్య, టీఎస్ యూటీఫ్ ఉపాధ్యాయులు నారాయణగౌడ్, శ్రీనివాస్, నర్సింలు, ఆర్టీసీ నాయకులు తదితరులున్నారు.



ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. మాలసోమారం గ్రామంలో సర్పంచ్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



దోమ మండల పరిధిలోని మోత్కూరులో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో వసుతుల కొరత ఉన్నదని కేఎస్అర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి దృష్టికి రావడంతో వెంటనే స్పందించి అంబేద్కర్ జయంతి సందర్భంగా కేఎస్అర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ వసుతుల కొరత తీరుస్తూ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి 8 కుర్చీలు, 2 ఫ్యాన్లు, ఏఎన్ఎం కాంతమ్మ అందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అజయ్‌కుమార్ రెడ్డి, కండక్టర్ మల్లయ్య, గుర్రప్ప, నర్సింహులు, బుగ్గోజి, పాలేపల్లి చంద్రయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్



మర్పల్లి మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి 132వ జయంతి వేడుకలను తహసీల్దార్ శ్రీధర్ సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు.

నవతెలంగాణ-మర్పల్లి

కోట్‌పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





నవతెలంగాణ-కోట్‌పల్లి

అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బార్వాద్ మోత్కుపల్లి కరీంపూర్, ఎన్కెపల్లి జిన్నారం, ఎన్నారం, రాంపూర్, బీరోల్, తదితర గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బార్వాద్ సర్పంచ్ వెంకటేష్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రాంచందర్ రెడ్డి, నాయకులు నర్సింలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా భద్రేశ్వర జాతర పల్లకీ సేవ





నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో ప్రసిద్ధమైన భద్రేశ్వర జాతర ఉత్సవాలు కనుల పండుగగా కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి పల్లకి సేవా కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. భద్రేశ్వర ఆలయం పాలకం మండలి జాతర ఉత్సవాలను భారీగా ఏర్పాటు చేశారు. పట్టణం పోలీసులు ప్రత్యేక బందోవస్తు కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి కొనసాగిన రథోత్సవ కార్యక్రమం కనుల పండుగగా సాగింది. భద్రేశ్వర జాతర ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు ఊరేగి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ బంటారం సుధాకర్, ఈవో శేఖర్‌గౌడ్, పాలక మండలి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





నవతెలంగాణ-చౌడాపూర్

మండల కేంద్రంతో పాటు మక్తవెంకటాపూర్,లింగంపల్లి పలుగ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా అయన విగ్రహలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులరిప్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజనసంఘాల నాయకులు, పలుగ్రామాల యువకులు, ప్రజలు పాల్గొన్నారు.



అంబేద్కర్ అందరివాడు





- కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ శరత్‌ుమార్ రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దోమ మండల పరిధిలోని మోత్కూర్, అయినాపూర్ ఆయా గ్రామాల్లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 132వ అంబేద్కర్ జయంతి వేడుకల్లో కేఎస్అర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లేశం, ఉప సర్పంచ్ కరణం శ్రీకాంత్‌రావు, సెక్రెటరీ అలీం, సురేష్, చెన్నయ్య, కృష్ణ, దోమ నర్సింలు, కార్బార్ అంజీలయ్య, యూత్ సభ్యులు వెంకటేష్, రాజు, విజయ్, ఆంజనేయులు, నరేష్, శ్రీనివాస్, నరసింహులు, నవీన్, భీమేష్, బీజేపీ నాయకులు అజయ్‌కుమార్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు యాదయ్య ఉప సర్పంచ్ బుగ్గయ్య, బీఎస్పీ మండలాధ్యక్షులు గార్లపల్లి మల్లన్న, రాజు, వెంకటేష్, గోపాల్ గౌడ్, బాబు, గాంగ్యనాయక్, నర్సింలు, గోవర్ధన్, శివాజీ, గ్రామ అంబేడ్కర్ యుత్ కమిటీ సభ్యులు డిటి బాబు, కమిటీ సభ్యులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం దేశానికి ఎంతో గర్వకారణం



- దాదాపుర్ సర్పంచ్ కృష్ణ

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దోమ మండల పరిధిలోని దాదాపుర్‌లో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, యువజన సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తరిగోపులలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దారుర్ మండల పరిధిలోని తరిగోపులలో యువజన సంఘం ఆధ్వర్యంలో జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు కె.మల్కయ్య అధ్యక్షతన అంబేద్కర్ జయంతిని జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ విశాల వెంకటరామిరెడ్డి, గ్రామ కార్యదర్శి స్వప్న, జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు మల్కయ్య, యువజన సంఘ సభ్యులు, వివేకానంద యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ



- బీఆర్ఎస్ మండల నాయకులు

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

హైదరాబాద్ నడిబొడ్డున హుస్సేన్ సాగర్‌కు ఆనుకుని ఉన్న నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణలో ధరూర్ మండలం గ్రామ సర్పంచులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వెనుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజ్ గుప్తా కుమ్మర్పల్లి సర్పంచ్ శ్రీనివాస్ అబ్బనూర్ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి గ్రామీణ సర్పంచులు నాయకులు పాల్గొన్నారు

ప్రజల సౌకర్యార్థమే అంబులెన్స్

- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్
- నక్కలపల్లి గ్రామానికి రూ. 3 లక్షలతో

అంబులెన్స్ వ్యాన్ అందజేత



నవతెలంగాణ-మొయినాబాద్

ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారిని ఆదుకునేందుకు ప్రయాణ సౌకర్యా ర్థం అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నక్కలపల్లి నిరంజన్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నక్కలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పం చ్ స్వప్న, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌండ్ల నిరంజన్ గౌడ్ అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే భాగ్యం రావడంతో ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు మారుమూల గ్రామమైన నక్కలపల్లి గ్రామం నుండి నగరం, మొయినాబాద్ మండలానికి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనారోగ్యానికి, ప్రమాదాలకు గురైనప్పుడు ఆస్పత్రులకు సకాలంలో వెళ్లాలేక పోతున్నారని చెప్పారు. దీన్ని గమనించి తన సొంత నిధులు రూ.మూడు లక్షలతో అంబులెన్స్ వ్యాన్ గ్రామానికి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అంబులెన్స్ వ్యాన్ డ్రైవర్ జీతంతో పాటు దానికి కావలసిన మెయింటెనెన్స్ ఖర్చులు అన్నీ తానే భరిస్తానని స్పష్టం చేశారు. ఈ సౌకర్యాన్ని గ్రామస్తులందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ స్వప్న మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అంబులెన్స్ ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి మంచి ఆలోచన నిరంజన్ గౌడ్‌కి రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. నిరంజన్‌గౌడ్ ఏర్పాటు చేసిన అంబులెన్స్ సౌకర్యానికి గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులందరూ పాల్గొన్నారు

నేటి తరానికి అంబేద్కర్ స్ఫూర్తి

- రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనిత రెడ్డి , ఎమ్మెల్యే కాలే యాదయ్య



నవతెలంగాణ మొయినాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నేటి తరానికి స్ఫూర్తి ప్రధాత అని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితరెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం. మండల పరిధి లోని పెద్ద మంగళారం గ్రామంలో సర్పంచ్ కోట్ల నరోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం ఎంపీపీ నక్షత్రం, జడ్పీటీసీ కాలే శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ కొంపల్లి అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చం ద్రారెడ్డి, డైరెక్టర్ జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు సుమలత, లత శ్రీనివాస్, మల్లేష్, సర్పంచులు రామచంద్ర రత్నం, మోర శ్రీనివాస్‌కుమార్, ఉపసర్పం చ్ రజిత, మాజీ సర్పం చులు రామకృష్ణాగౌడ్, ఎంపీటీసీ మాజీ వైస్ చైర్మన్ డప్పు రాజు, బెగారి రాజు, గ్రామ అధ్యక్షుడు నాగరాజు సాయిలు కుమార్, నాయకులు జీవన్ సంజీవ రావు, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, నరసింహారెడ్డి, శ్రీశైలం, ధనారెడ్డి, వెంకటొరెడ్డి, హనుమంత్‌రెడ్డి, మాధవరెడ్డి వీరారెడ్డి, వార్డు స భ్యులు ప్రవీణ్‌గౌ డ్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

'దేశానికి అంబేద్కర్ ఆదర్శం'



నవతెలంగాణ-మొయినాబాద్

దేశానికి అంబేద్కర్ ఆదర్శమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం నగరంలో నిర్వహిస్తున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కోసం హిమాయత్‌నగర్‌లోని ఠాగూర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా నగరంలో అంబేద్కర్ విగ్రహాన్ని 125 అడుగుల ఎత్తున కాంస్య విగ్రహాన్ని నిర్మించడం ఆదర్శమన్నారు. సమున్నత విజ్ఞాన మూర్తి సామాజిక సమానత్వమూర్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం హైదరాబాద్‌కు వెళ్లే బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి, అఖిల భారత యాదవసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్, హిమాయత్‌నగర్ ఉపసర్పంచ్ శ్యామ్‌రావు, వెంకటాపూర్ సర్పంచ్ మనోజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి



గౌలిదొడ్డిలో జయంతి వేడుకల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ రేఖాయాదగిరి



హైదర్షాకోట్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, దళిత సంఘాల నాయకులు



మంచిరేవుల వద్ద పాల్గొన్న నార్సింగి పాలకవర్గ సభ్యులు, దళిత సంఘాల నాయకులు

- ఊరురా అంబురాన్నంటిన సంబురాలు
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఊరేగింపులు

నవతెలంగాణ-గండిపేట్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గండిపేట్ మండలంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, దళిత సంఘాల అద్వర్యంలో జయంతి నిర్వహించారు. అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఖానాపూర్, వట్టినాగులపల్లి, గండిపేట్, గౌలిదొడ్డి, మంచిరేవుల. నార్సింగి, మణికొండ, నేక్నాంపూర్, పుప్పాల్‌గూడ, బండ్లగూడ, హైదర్షాకోట్, ఫీరంచెరువు, గంధంగూడ, హిమాయత్‌సాగర్, దర్గా ఖలీజాఖాన్, కిస్మత్‌పూర్ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఘనంగా ఉరేగింపులు నిర్వహించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి భారీగా తరలివెళ్లారు. నార్సింగి మున్సిపాలిటీ నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా ఆధ్వర్యంలో వెళ్లారు. బండ్లగూడ, మణికొండ మున్సిపాటీల నుంచి నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంల్లో నాయకులు, ప్రజా సంఘాల నాయకులు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, దళిత సంఘాలు, మాల, మాదిగ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



నార్సింగిలో మాల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



బండ్లగూడలో దళిత బస్తీలో పాల్గొన్న మాజీ సర్పంచ్ గంగాని హరికృష్ణ, బీఎస్పీ నాయకులు, దళిత సంఘాల సభ్యులు



ఖానాపూర్‌లో పాల్గొన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు



నార్సింగి మున్సిపాలిటీలో పాల్గొన్న ప్రజా గాయకుడు గద్దర్, చైర్‌పర్సన్ రేఖాయాదగిరి



ఖానాపూర్‌లో చలివేంద్రం ప్రారంభించిన అఖిలపక్ష నాయకులు



నార్సింగి మున్సిపాలిటీ నుంచి హైదరాబాద్ తరలిన బీఆర్ఎస్ నాయకులు



మంచిరేవుల రహదారి వద్ద పాల్గొన్న ప్రజా, దళిత సంఘాల నాయకులు



మేయర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



గంధంగూడలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



నేక్నాంపూర్‌లో పాల్గొన్న దళిత సంఘాలు, బీఆర్ఎస్ నాయకులు



కోకాపేట్‌లో పాల్గొన్న కౌన్సిలర్ శివారెడ్డి



కిస్మత్‌పూర్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, నాయకులు

ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి





నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలో రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి నిర్వహించారు. గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ప్రెసిడెంట్ చెన్నం రాజు, వార్డ్ మెంబర్లు రాగం జంగయ్య యాదవ్, వసంత్ కుమార్, ఏరియా కమిటీ సభ్యులు శంకరి రాజు ముదిరాజ్, యాదగిరి, నాయకులు రమేష్‌గౌడ్, నారాయణ, సురేందర్, నరేందర్ గౌడ్, ఖాదర్ ఖాన్, ఫయాజ్, భిక్షపతి, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...



శేరిలింగంపల్లి 106 డివిజన్‌లోని రైతు మార్కెట్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జేరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్య రాథోడ్, మారెళ్ల శ్రీనివాస్, డివిజన్ సీనియర్ నాయకులు రాజేందర్, నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ జహంగీర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, పోచయ్య, జిల్లా మైనారిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజీముద్దిన్, కవిరాజ్, శేఖర్, ఆటో యూనియన్ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక మియాపూర్‌లో నిర్వహించిన అంబేద్కర్ 132వ జయంతి వేడుకలలో బీజేపీ నేత గజ్జల యోగానంద్, కార్పొరేటర్ పూజితగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్‌లు పాల్గొని నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో...

స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియం దగ్గర అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్ మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ చైర్మన్ తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి, స్పందన సేవా సంస్థ చైర్మన్ కొమ్ముల శ్యామ్, బేగరి చెన్నయ్య, సలీం, ఆనంద్, రవి, రాంబాబు, యేసు, తదితర మిగతా సభ్యులు పాల్గొన్నారు.





తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టీఈజేఏ జిల్లా అధ్యక్షులు ఎల్ పాండు నాయక్, ప్రధాన కార్యదర్శి నేనావత్ రవికుమార్‌నాయక్, గౌరవాధ్యక్షులు చుక్యానాయక్, ఉపాధ్యక్షులు బాబుసింగ్, హరిశ్చందర్, నీల్యా నాయక్, రాజునాయక్, ప్రకాష్, తుకారం, ప్రేమ్‌సింగ్, రమేష్, బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం, ఆదిభట్లలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ భూపతి గంగ మహిపాల్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు దండెం రాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



'దేశం గర్వించదగ్గ మహనీయుడు అంబేద్కర్'



నవతెలంగాణ-కొడంగల్

భారత రాజ్యాంగ ప్రధాత, దేశం గర్వించదగ్గ వ్యక్తి బీఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని గ్రామ పెద్దలు నర్సప్ప, సాయి రెడ్డి, అనంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి నర్సింగ్‌రావు, పి.వెంకట్ రాంరెడ్డి, కె.మహి పాల్, పిహెచ్ నర్సింహ, కె.అంజి, ఆశప్ప, నాగిరెడ్డి, భీమచారి, చంద్రకంటి ఆంజనేయులు, మున్నూరు వెంకట్, సపెట్ల బసంత్, తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పటేల్ విజయకుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం హైదరాబాద్‌లోని అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్లారు. ఎంపీపీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ తిరుమల స్వామి, ఎంపీఓ రవీందర్, అధికారులు, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



దేశం గర్వించే మహానుభావుడు అంబేద్కర్



- ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి
- ఉప్పరిగూడలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన మందకృష్ణ
- మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశం గర్వించే మహనుభావుడని, సమున్నత విజ్ఞాన మూర్తి అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్ర హానికి స్థానిక పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ మేధావులలో ఒక్కరైనా అంబేద్కర్‌కు తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని, ప్రపంచంలో కెల్లా ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి దేశానికే దిక్సూచిగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్, చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు జగన్నాథం, సుజాత రవీందర్, మమత శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి మడుపు వేణుగోపాల్, జగదీశ్వర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణమాదిగ, మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు, జడ్పీటీసీ మహిపాల్, సర్పంచ్ రామిరెడ్డిలతో కలిసి అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహేందర్, కాంగ్రెస్ నాయకులు వీరేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగడి గురుకుల పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

కొత్తగడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. అపర్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన భావి భారత పౌరులైన విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

చందానగర్‌లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. శ్రీరామ్‌నగర్, ఎంఏ నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి అసెంబ్లీ కన్వీనర్ కర్లపూడి రాఘవేంద్రరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

కాటేదాన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, బాబు, సుధాకర్‌రెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

తాండూర్ మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







నవతెలంగాణ-తాండూరురూరల్

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తాండూర్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నర్సప్ప జనరల్ సెక్రెటరీ రవీందర్. జాయింట్ సెక్రెటరీ రజిత. శ్రీనివాస్ రెడ్డి. రామ్ రెడ్డి. శ్రావణ్ కుమార్. విశ్వనాథ్. అరవింద్ రెడ్డి. రవీందర్ రెడ్డి. వెంకటేశ్వర్లు మల్లేష్. శ్రీనివాస్ గౌడ్.ప్రకాష్ ఆంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిచారు. ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. మండలం మల్కాపూర్ గ్రామపంచా యతీ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి సర్పంచ్ విజయలక్ష్మి పండరి ఎంపీటీసీ నివాళులర్పించారు. మండలం కోట బాస్‌పల్లి లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి సర్పంచ్ నాగార్జున వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రాంరెడ్డి గ్రామస్తులు నివాళులర్పించారు. మండలం కరణ్‌కోట లో తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోయ అశోక్ ఉప సర్పంచ్ హేమంత్ యువకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళు లర్పించారు.



బుద్ధారంలో రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్ అంబేద్కర్ గ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ-నవాబ్‌పేట్

పరిగిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో గిరిజన విద్యార్థి సంఘం, ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు హరినాయక్, గిరిజన విద్యార్థి సంఘం తాలుకా కన్వీనర్ మహేష్ నాయక్, పరిగి మండలాధ్యక్షులు అనిల్‌నాయక్, జీవీఎస్ చౌడాపూర్ మండలం నాయకులు గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ కేంద్రంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మండలం చిగురాల్‌పల్లి గ్రామంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కొడంగల్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




నవతెలంగాణ-కొడంగల్

వాడవాడలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మండలం చిరునందిగామ గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిద్ధప్ప, బీములు, ఆనంద్, శ్రీను, కనకప్ప, నరేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ బోడి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ మంజుల దస్తప్ప, నాయకులు వీరన్న, దౌల్తాబాద్ పట్టణ అధ్యక్షుడు మలే అంజి, సురారం సాయిలు, కూర్మని కృష్ణ, మహిపాల్, మాల రాములు, సిద్దు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులున్నారు.



అట్టడుగు బడుగు, బలహీన వర్గాల జాతుల కోసం తన జీవితం మొత్తం త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని అంబేద్కర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు అన్నారు. మండలం రుద్రారంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీదేవి గారి పాప మ్మ, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ హనుమయ్య, దేవి గారి ప్రకాష్ రాజ్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని సర్పంచ్ వడ్ల నాగమణి నరసింహ చారి, ఉప సర్పంచ్ తలారి నవిత వెంకట్ ముదిరాజ్‌లు కొనియాడారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను బొంరాస్‌పేట్ మండలం ఎన్కేపల్లిలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీలు, కష్ణ తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-వికారబాద్ డెస్క్

దారుర్ మండల పరిధిలోని నాగారంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తలారి రాజు అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకున్నారు.



17తేదీన దోమ మండల పరిధిలోని మోత్కూరులో శ్రీ చిరుతల రామాయణము ప్రారంభం కాబోయే వీధి నాటకం వాల్ పోస్టర్‌ను కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లేశం, అజయ్ కుమార్ రెడ్డి, నాటకోపాధ్యాయులు కృష్ణయ్య, నాటకం కళాకారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్



కందనెల్లిలో అంబేద్కర్ పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ మధులత

నవతెలంగాణ- నవాబ్‌పేట్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా

కందుకూరులో భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-కందుకూరు

అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కందుకూరు మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నేదునూరి గేటు నుంచి గూడూరు గేటు నుంచి, మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. జై భీమ్ నినాదాలతో కందుకూరు మండల కేంద్రం మారు మోగింది. బైకులకు జై భీమ్ జెండా కట్టుకొని, ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కందుకూరు సిఐ కృష్ణంరాజు మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా వెనుకబాటుకు చెందిన వర్గాల ప్రజలకే కాకుండా దేశం గర్వించబడ్డ మహా నాయకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా , కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఈ దేశ ప్రజలకు సేవలందించారిని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామ్ చందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవిత చరిత్ర తెలుసుకోవాలని కోరారు. రాజ్యాంగంలో అమలు పరిచిన అంశాలు ప్రజలందరూ తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బి. శ్రీనివాస్, కేవీపీఎస్ నాయకులు ఎ.కుమార్, పుల గాజుల జంగయ్య, వైఎస్సార్ టీపీ మండల అధ్యక్షులు జాపాల కిష్టయ్య, సర్పంచ్ యాలాల శ్రీనివాస్, ఎంపీటీసీ సురేష్, ముదిరాజ్ సంఘం నాయకులు కొరివి సురేందర్, నాయకులు ఊటు మహేందర్, నాయ కులు గాదె కుమార్, శేఖర్,. బొర్ర రాములు, కందపెద్ద నరసింహ, గులివి జైపాల్, సతీష్, నిఖిల్, వెంకటేష్, కరుణాకర్, ప్రశాంత్ వివిధ గ్రామాలకు చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి
జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి

కందుకూరు: అంబేద్కర్ ఆశయాన్ని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి అన్నారు. సందర్భంగా కందుకూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్ రాములు, సర్పంచ్ యాలాల శ్రీనివాస్, ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, రైతుబంధు నాయకులు అమరేందర్ రెడ్డి, నాయకులు తాళ్ల కార్తి, బొక్క దీక్షిత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పాండుగౌడ్, చందు, వత్తుల శీను, గోరెంకల రామకృష్ణ వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి
కందుకూరులో..

కాంగ్రెస్ మండల నాయకులు, సబవత్ కృష్ణనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కకర్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ సమగ్ర సామాజిక స్వరూపాన్ని ముందే అర్థం చేసుకుని, భావిభారతం ఏలా ఉండాలో దిశానిర్దేశం చేసి, భారతజాతికి వెల కట్టలేని సేవలందించి, ముందుతరాలకు దారిచూపిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగా రెడ్డి, వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్‌రెడ్డి, మాజీ చైర్మెన్ సరుకొండ మల్లేష్ కో-ఆప్షన్ నెంబర్ సులేమాన్, మైనార్టీ చైర్మెన్ సయ్యద్ అజీజ్, ఎస్టీ సెల్ సభావత్ గణేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ బొక్క భూపాల్ రెడ్డి, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అఫ్జల్‌బేగ్, మాజీ యూత్ అధ్యక్షులు ఢిల్లీ శ్రీధర్, దంతోజు నరసింహచారి, వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్ గణేష్ జిల్లా నాయకులు వినోద్ చారి, సుధాకర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి
కందుకూరులో..

దేశంలో అన్ని వర్గాల వారికి ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో సమన్యాయం కోసం అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించిన ఘనత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌దేనని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ దేవేందర్ రెడ్డి అన్నారు . శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా , బీజేపీ మండలాధ్యక్షులు ఆనెగౌని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో కందుకూరు మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మంద జ్యోతి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు గంగాపురం రాజేందర్ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మంద పాండు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సత్తయ్య ,జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లబోలు నరసింహారెడ్డి , పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్, మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమి రెడ్డి ,జిల్లా నాయకులు దేశం సత్తిరెడ్డి, బండ ఆంజనేయులు, యువ మోర్చా మండల అధ్యక్షుడు ఏల్కపల్లి లింగం ,సామ సురేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఎడ్ల నారాయణ ,రఘునందన్ ,యాదిరెడ్డి, పాల్గొన్నారు.



హైదరాబాద్‌కు తరలిన నాయకులు, అధికారులు



నవతెలంగాణ-ఆమనగల్

అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు కడ్తాల్ మండల కేంద్రం నుంచి రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బస్సును జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు, తహసీల్దార్ మురళీకృష్ణ తదితరులతో కలిసి జడ్పీటీసీ హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, రెవెన్యూ కార్యాలయం అధికారులు, ఆయా గ్రామాల కావలి కార్లు పాల్గొన్నారు.

నేడు యాచారంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

- **హాజరుకానున్న విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
- **పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్**



నవతెలంగాణ-యాచారం

నేడు యాచారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పార్టీ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిలు హాజరవుతున్నట్టు తెలిపారు. మండల కేంద్రంలో వందలాది మందితో ర్యాలీ నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని దాదాపు 2 వేల మందితో నిర్వహించనున్నట్టు రమేష్ గౌడ్ తెలిపారు. పార్టీ బాధ్యులంతా ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ళ జంగమ్మ యాదయ్య, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశ్ఛ, పీఏసీఎస్ చైర్మెన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, మొహమ్మద్ కాజు, కల్లూరి శివ పాల్గొన్నారు.

అమృత కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు: సర్పంచ్ శ్రీశైలం





నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలో గురువారం రాత్రి ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు గ్రామానికి చెందిన రాజమోని అమృతకు చెందిన రేకుల ఇంటి పైకప్పు కూలిపోయింది. గతంలోనే తమ ఇల్లు కూలిపోవడంతో ప్రభుత్వం రెండు పడకల ఇండ్లు మంజూరు చేయాలకి అమృత ప్రభుత్వాన్ని కోరింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో అప్పు చేసి ఈ మధ్యనే రేకుల ఇంటిని నిర్మించుకుంది. అప్పులు చేసి కట్టుకున్న ఇల్లు గాలివానకు కూలిపోయింది. ఆ ఇంటిని పునర్నిర్మించుకునే స్తోమత అమృతకు లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, అమృతకు డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సర్పంచ్ శ్రీశైలం కోరారు.

ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు







నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలివెరు మాధవులు, అంబేద్కర్ యువజన సంఘాల మండల అధ్యక్షులు సిద్దిగారి దాసు తదితరుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, ఉపసర్పంచ్లు రామకృష్ణ, శారదా పాండు నాయక్, ఆయా పార్టీల నాయకులు చందోజీ, జవాహర్ లాల్‌నాయక్, హీరాసింగ్ నాయక్, యాదగిరి రెడ్డి, బిచ్చా నాయక్, లక్పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోనాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఆమనగల్

మండలంలోని కోనాపూర్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ కడారి మలమ్మ యాదయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్ హాజరై మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



-చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ

గ్రామ సర్పంచ్ కడారి మలమ్మ యాదయ్య ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్ ప్రారంభించారు. బాటసారులతో పాటు గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సరిత పంతు నాయక్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ రమేష్ నాయక్, నాయకులు గుత్తి బాలస్వామి, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రారెడ్డినగర్ కాలనీలో ఘనంగా అయ్యప్ప పూజ



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలోని ఇంద్రారెడ్డినగర్ కాలనీలో శుక్రవారం అయ్యప్ప పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదానం అన్నదానం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో మీర్జాగూడ గ్రామ సర్పంచ్ రవీందర్‌గౌడ్, ఉపసర్పంచ్ శాంతి కిషన్‌సింగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కురుమ వెంకటేష్, సీనియర్ నాయకులు నరసింహగౌడ్, వార్డు సభ్యులు వై.ప్రవీణ్ కుమార్, సిహెచ్ కుమార్, ఎం.ఒగ్గు ఆంజనేయులు, కె.మల్లేష్, సిహెచ్ రవి, జి. రాములు, ఆర్. భీమయ్య, జె. శీను, ఆర్. అంజి, ద్రోణాచారి, ఎల్బీరెడ్డి, రాజు,యాదయ్య, డి .నరసింహా తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం





- గ్రామాల నాయకులు

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-తలకొండపల్లి

నవభారత రాజ్యాంగ బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయా సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం

తలకొండపల్లి మండలంలోని పడకల్, చౌదర్‌పల్లి, తలకొండపల్లి, రాంపూర్ ,వెల్జాల్, సంఘయపల్లి, చెన్నారం, జంగారెడ్డిపల్లి, రాంపూర్, గట్టు ఇప్పలపల్లి, చీపునుంతల, దేవునిపడకల్ ఆయా గ్రామాల్లో , మండలంలో వివిధ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ , ఎమ్మార్పీఎస్ నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులరల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ముజిబుర్ రహిమాన్ ఎంపీటీసీ అంబాజీ ఉపసర్పంచ్ అజీజ్,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రవి గౌడ్, స్వప్న భాస్కర్ రెడ్డి, సర్పంచ్ శ్రీశైలం, చంద్రయ్య, మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు రమేష్, డిగ్రీ కష్ణ, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జ్ అజీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- ఎంపీపీ వై.రవీందర్ యాదవ్

నవతెలంగాణ-కేశంపేట

బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేశంపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించనున్న అంబేద్కర్ భారీ విగ్రహాన్ని తిలకించేందుకు మండలం నుంచి యువత బయలుదేరుతున్న బస్సును ఎంపీపీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్, సింగిల్ విండో చైర్మన్



జగదీశ్వర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్, సర్పంచ్‌లు వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, శ్రీశైలం గౌడ్, తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీలతశ్రీనివాస్, కృష్ణయ్య, నాయకులు వెంకన్నయాదవ్, అంజిరెడ్డి, యాదగిరి, తహసీల్దార్ అజంఅలీ, ఇన్‌చార్జి ఎంపీడీఓ రవిచంద్రకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-కొత్తూరు

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ చిర్ర సాయిలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పద్మమ్మ, విఠలాచారి, త్రిభుస్ రెడ్డి, ఇనాషమ్మ మంజుల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, కిషోర్‌గౌడ్, మాజీ సర్పంచ్, రంగారెడ్డి, నర్సింహా, షాద్నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మధుసూదన్‌రావు, మాజీ వార్డు మెంబర్స్, మోహన్‌రెడ్డి, గ్రామ



పెద్దలు,శేఖర్ రెడ్డి, భోజిరెడ్డి, రవీందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, వరుణ్ గౌడ్, చాకలి మధు, కుమ్మరి శీను, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు











- కొత్తపల్లి, సింగారంల్లో విగ్రహాల ఆవిష్కరణ
- జై భీమ్ అంటూ నినాదాలు
- నందివనపర్తి, యాచారం మండలంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-యాచారం

వాడవాడలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి, సింగారం గ్రామాల్లో నూతనంగా అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం మేడిపల్లి, మాల్, చింతపట్ల, యాచారం, గున్ గల్, తక్కళ్లపల్లి, తాడిపర్తి, ధర్మన్నగూడ, చిన్నతుండ్ల, నంది వనపర్తి, తమ్మలోనిగూడ, నల్లవెల్లి, చౌదర్పల్లి, తాడిపర్తి, తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. నంది వనపర్తి, యాచారం కేంద్రంలో జై భీమ్ అంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన జయంతి సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుకన్య భాష, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, తహసీల్దార్ సుచరిత, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

పాపిరెడ్డిగూడలో క్రికెట్ పోటీలు ప్రారంభించిన జడ్పీటీసీ

నవతెలంగాణ-కేశంపేట

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి అన్నారు. కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పాపిరెడ్డిగూడ గ్రామ యువకుల ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ యువత అంబేద్కర్ సూచించిన,బోధించిన మార్గంలో నడుస్తూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ఫకీర గౌడ్, కుర్వగూడెం నర్సింలు, అబ్బి శీను, కృష్ణయ్య, రామస్వామి, ప్రేమ్, కుమార్, గ్రామ యువకులు, క్రీడాకారులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో వైద్య శిబిరం



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండలంలోని బల్సులపల్లి గ్రామంలో శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో కామినేని ఆస్పత్రి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 192 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, వారికి కావాల్సిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, చుక్కాపూర్ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బల్సులపల్లి దేవాలయ కమిటీ చైర్మన్ పి.దాసునాయక్, కల్వకుర్తి గౌడ సంఘ కన్వీనర్ అశోక్‌గౌడ్, దశరథ్ నాయక్,లక్ష్మన్ నాయక్, రవి నాయక్, రాథోడ్ యూత్ ప్రెసిడెంట్, యాదగిరి నాయక్, యూత్ కోశాధికారి బాలకృష్ణ నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లక్సమాన్ నాయక్, మల్లేష్ పాల్గొన్నారు.





రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న సీఎం కేసీఆర్

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ- రంగారెడ్డి డెస్క్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని, దళితులపై కపట ప్రేమ చూపిస్తూ దళితులను మరొక్కసారి మోసం చేయడానికి సిద్ధమయారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ విమర్శించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా షాద్‌నగర్ ముఖ్య





కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరకు వచ్చాక అంబేద్కర్ విగ్రహం గుర్తుకు వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు దళితున్ని మొదటి ముఖ్యమంత్రి చేస్తానని హామీనిచ్చి, దళితులను మోసం చేశారని అన్నారు.ఈ రాష్ట్రంలో రాచరిక



పాలన కొనసాగుతోందనీ, అన్యాయాలను ప్రశ్నిస్తే జైలుకు పంపేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో దళితుల ఓట్లు కొల్లగట్టాలనే ఉద్దేశంతోనే అంబేద్కర్ విగ్రహం తెరపైకి తీసుకువచ్చారని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జిల్లేడ్ గ్రామంలో సర్పంచ్ బాబురావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని చౌదరిగుడా మండల పరిధిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హఫీజ్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

గ్రామాల్లో ఘనంగా అంబేద్కర్ ఉత్సవాలు



నవతెలంగాణ-మొయినాబాద్

బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. తోల్కట్ట గ్రామంలో గ్రామ సర్పంచ్ కె శ్రీనివాస్ మాజీ సర్పంచ్ బొలిగిద్ది సత్యనారాయణ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. మరియు మండల పరిధిలోని నాగిరెడ్డి గూడలో గ్రామ ఎంపీటీసీ జీనుకుంట అర్జున్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ వార్డుసభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ



నవతెలంగాణ-ఆమనగల్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆయన సతీమణి మాధవి, కుమారులు దుర్గా ప్రసాద్ రెడ్డి, కృష్ణ వంశీధర్ రెడ్డితో తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చెంగోల్ గ్రామంలో తాండూరు మండల బీసీ కన్వీనర్ రాకేష్ గౌడ్ అండ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు

నవతెలంగాణ-తాండూరు రూరల్

బంధాలను కలుపుతున్న 'బలగం'

- కంట తడి పెడుతున్న ప్రజలు
- 'బలగం' సినిమా ఓ ప్రభంజనం
- ఆకర్షితులవుతున్న ప్రజలు



ప్రేమ అనురాగాలు దగ్గరవుతాయి



ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ అందులోని సారాంశాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండే విధంగా ఈ సినిమా తోడ్పడుతుంది. గ్రామంలో ఉన్న ప్రజలకు ప్రేమానురాగాలపై అవగాహన కలిగేందుకు ఉపయోగపడు తుందని ప్రతి ఊరిలో ఈ సినిమా చూపిస్తున్నారు. ప్రజలకు అర్ధమయ్యే రీతిలో బుర్ర కథలతో అందరికీ అర్థమయ్యే రీతిలో పాటతో మారు మూల గ్రామాల్లో తీసిన ఈ బలగం నిదర్శనం.

వెంకటేష్ యాదవ్, బార్వాద్ సర్పంచ్

నవతెలంగాణ-కోట్‌పల్లి

'బలగం' సినిమా పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లో ఓ ప్రభంజనం సృష్టిస్తుంది. ఆ సినిమాలో పల్లెటూరు విధంగా సినిమా బుర్రకథలు ఉండడంతో గ్రామాల్లోని ప్రజలు ఆకర్షితులవుతున్నారు. ఈ సినిమా పల్లెటూరి ప్రజలకు అర్థమయ్యే విధంగా ఉండడంతో వివిధ గ్రామాల్లోని సర్పంచులు గ్రామ పంచాయతీ ఆవరణల వద్ద ఫ్రీగా ప్రజలకు చూపిస్తున్నారు. మండల పరిధిలోని బార్వాద్‌లో సర్పంచ్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో హనుమాన్ మందిర్ వద్ద ఏర్పాటు చేసిన బలగం సినిమాకు అధికసంఖ్యలో గ్రామస్తులు పాల్గొని సినిమా చూసి కంటతడి పెట్టుకున్నారు. గతంలో గొడవలు పడ్డ అన్నదమ్ములు బంధువులు ఈ సినిమా చూసిన తర్వాతక లుసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్తులు చర్చికుంటున్నారు. 'తోడుగా నాతో నుండి నీడగా నాతో నడిచి నువ్వెక్కడ వెళ్లినావు కొమురయ్యా, నీ జ్ఞాపకాలు మారువామయ్యో కొమురయ్యా' అనే పాటకు ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. గతంలో గ్రామాల్లో తెల్లని గుడ్డవేసి ప్రొజెక్టర్‌తో సినిమాలు చూపేవారంట మళ్ళీ ఈ సినిమా ద్వారా గ్రామాల్లో అలాంటి పరిస్థితి నెలకొనడంతో పాత రోజులను గుర్తు చేసుకుంటూ గతంలో 'ఒసే రాములమ్మ' సినిమా ఇప్పుడు ఈ సినిమా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

విడిపోయిన కుటుంబాలు కలిసిపోతాయి



ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టు కుంటున్నారు. మారుమూల గ్రామాల ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఉండ డంతో ఈ సినిమాలో ఉండే విధంగా గ్రామాల్లో గొడవలు జరుగుతాయని ఈ సినిమాలో అన్నదమ్ములు బంధువులు చివరికి ఎలా కలిసిపోయారో చూసిన ప్రతి ఒక్కరూ అలానే కలిసిమెలిపోయి ఉండేందుకే ఈ బలగం

రాంచంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు

- ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టిన గ్లామర్ బైక్
- గున్‌గల్ చౌదర్పల్లి గేటులో ఘటన

నవతెలంగాణ-యాచారం

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకట్ నారాయణ తెలిపిన వివరాల ప్రకారం యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన రైతు అమీర్పేట శ్రీశైలం (44) హైదరాబాద్ నుంచి తమ గ్లామర్ బైక్ (టీఎస్ 08 ఈ జీ 2435) పై ఇంటికి వస్తున్నాడు. గున్ గల్ క్రీడా సమీపం లోకి రాగానే రోడ్డుపైన ఎలాంటి ఇండికేటర్ లైట్ లేకుండా రికవరీ (టీఎస్ 07 జెటి 4494)ఉన్న వాహనం ఆగి ఉంది. ద్విచక్ర వాహనాదారుడు ఆగి ఉన్న రికవరీ వాహనాన్ని గమనించకుండా బలంగా ఢీ కొట్టాడు. దీంతో అమీర్పేట శ్రీశైలం తీవ్రంగా గాయపడ్డాడు. విషయాన్ని గమనించిన స్థానికులు, విధులు నిర్వహిస్తున్న పెట్రోల్ మొబైల్ పోలీసులు గాయపడిన బాధితుని 108 సర్వీస్ ద్వారా హైదరాబాద్‌లోని సాగర్ కాంప్లెక్స్ దగ్గర గురువా ఆస్పత్రికి తరలించారు. దీంతో రోడ్డుపైన ఆగి ఉన్న వాహనదారుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకట్ నారాయణ తెలిపారు.



హైదరాబాద్ నడబొడ్డున ఏర్పాటు చేసిన 125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో హెలికాప్టర్‌తో అంబేద్కర్ విగ్రహంపై పూల అభిషేకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి వికారాబాద్ జిల్లా, పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తిలకించారు. ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

నవతెలంగాణ- వికారాబాద్ డెస్క్



తాండూర్ పట్టణ కేంద్రంలో డీఎస్పీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ డీఎస్పీ శేఖర్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

నవతెలంగాణ- తాండూర్



పూజలు చేస్తున్న అయ్యప్ప స్వాములు

అమ్డాపూర్‌లో ఘనంగా అయ్యప్ప పడిపూజ

నవతెలంగాణ-మొయినాబాద్

అయ్యప్ప స్వామి జయంతి సందర్భంగా మండలం అమ్డాపూర్ గ్రామంలో అయ్యప్పస్వామి భక్తులు ఘనంగా అయ్యప్ప స్వామి పూజ చేసి 18 మెట్ల పడికాల్చి అన్నదాన కార్యక్రమం చేసారు. నాయకులు బూర్గు గోపి క్రిష్ణరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.